Regd No H/NL 18

ఏకప్రతి 40 పైసలు

శుక్రవారం 21-3-75

# జమీన్ రైతు

స్థాపకులు నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 12

కౌసా +

తెంకాయమందు సేవించండి, ఆయాసము వెంటనే నివారణయగును. కళ్ళె త్రీగా తెగిపోయి హాయిగా నుండును. ఇసినోఫీలియా కు చాలామంచిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలముకలిగించు అత్యుత్తమ ఔషధము వెల: 200 మి లీ రు 6-00

వి. యస్. ఫార్మా

రాయాజీవీధి - నెల్లూరు

ప్రసిద్ధమైన

క్వాలిటీ ఆయిల్ ఇంజన్లకు

మాతో సంప్రదించండి

డిస్ట్రిబ్యూటర్లు:

కృష్ణా ఇంజనీరింగ్ కంపెనీ,

15/18, బృందావనం - నెల్లూరు

# ప్రధానికి గండం తప్పింది!

## దేశంలో హింసాధోరణి విచ్చలవిడి అవుతున్నది!



ప్రధాని ఇందిరాగాంధీకి గండం తప్పింది; 18 తేది ఆమె సాక్ష్యం యిచ్చిన అలహాబాదు హైకోర్టు హాలులోకి లోడ్ చేసిన రివాల్వర్‌ను గుడ్డలక్రింద దాచుకొని వచ్చిన ఒకవ్యక్తి పట్టుబడ్డాడు. అతను ఏ దురుద్దేశ్యంతో వచ్చాడో ఏమో యింకా బయటపడలేదుకాని; ఆమెను హత్యచేయాలనే వుద్దేశ్యంతప్ప, కోర్టులోకి రివాల్వర్‌తో ప్రవేశించాల్సిన అవసరంలేదు. అతను ఏ రాజకీయ విశ్వాసాలు కలవాడో, ఎవరి మద్దతువున్నవాడో తెలియలేదుకాని, అతను దుర్మార్గుడని మాత్రం తేలింది.

మొన్న సమస్తిపూర్ బాంబు రైల్వేమంత్రి మిశ్రాను పొట్టనపెట్టుకొన్నది; నిన్న అలహాబాదు రివాల్వర్ ప్రధాని సమక్షానికి చేరుకున్నది. ఏమిటీవైపరీత్యం?

దేశంలో హింసాయుతధోరణి ప్రబలిపోతున్నదనడానికి ఆ లక్ష్యంతో అసూయతో ఎటువంటి అఘాయిత్యానికైనా పాల్పడే విపరీతబుద్ధులు వుడుతున్నారనడానికి ఈరెండు సంఘటనలు ప్రత్యక్ష సాక్ష్యాలు. సిద్ధాంతాల్లో, విధానాల్లో రాజకీయంగా విభేదాలుండవచ్చు; ఘర్షణ పడవచ్చు. దానికి ప్రజాస్వామ్యయుతమైన రాజమార్గంవుంది. కాని ఆ మార్గంలో నమ్మకంలేనివారు, ఆ మార్గం తమ గమ్యానికి అవరోధం అనుకునేవారు, హింసతో ప్రత్యర్థులను తొక్కి ప్రయత్నించదలచుకుంటేతప్ప, ఇటువంటి అనాగరిక ఆటవిక చర్యలకు దిగవలసిన అవసరం లేదు. అటువంటిరాజకీయశక్తులు దేశంలో ఎక్కువైపోతున్నాయేమో ననిపిస్తుంది.

దేశం క్లిష్టదశలోనే వుంది; అన్ని విధాల పరీక్షాసమయంగానేవుంది. అధిక ధరలు, అంతరాలు, అవినీతి, నిరుద్యోగం వగైరా సమస్యలు ప్రజల్లో అశాంతిని, అసహనాన్ని తీవ్రంగా కల్గిస్తున్నాయి. ప్రజల ఓర్పును పరీక్షిస్తున్నాయి. వీటిని అందరూకలిసి నిర్మాణాత్మకంగా ఎదుర్కోగలిగితేతప్ప, దేశం కోలుకోదు; ప్రజల అసంతృప్తి అగ్నిమీద ఆజ్యంపోస్తే అరాజకంతో దేశమే తగులబడిపోతుంది. దేశం నేడు ఆ స్థితికే వస్తున్నదా అనే భయసందేహాలు కలుగుతున్నాయి. అధికారంలోవున్న కొందరిమీద అదేపనిగా వ్యక్తిగతంగా విష ప్రచారం జరుగుతున్నది; ద్వేషం కల్గించబడుతున్నది. అటువంటి ప్రచారాని కొడికట్టకంలో వుద్దేశ్యాలేమైనా కావచ్చు; అది కడకు హత్యలకు హింసలకు దారితీస్తున్నది. రైల్వే మంత్రి హత్య జరిగిన

—కొరవ 5 పేజీలో

### ఆలూలేదు, చూలూలేదు...

# నెల్లూరు చక్కెరఫ్యాక్టరీకి ఆదిలోనే హంసపాదం!

ఆలూలేదు, చూలూలేదు కొడుకుపేరు సోమలింగం అన్నట్లుగావుంది కోవూరు చక్కెరఫ్యాక్టరీ వ్యవహారం. ఇంకా షేరు ధనం వసూలుకాలేదు; నిధులు మంజూరు జరగలేదు; స్థలనిర్ణయంకాలేదు; ఫ్యాక్టరీ కనుచూపుమేరలోలేదు... అప్పుడే డైరెక్టర్లబోర్డు విషయంలో పేచీ మాత్రం ప్రారంభమైంది! పనికంటేపోటీ ముందు ప్రారంభం కావడం సాంప్రదాయమైపోయింది.

రిజిస్ట్రారు బోర్డు ఆఫ్ డైరెక్టర్లను నియమించి వుత్తరువులు పంపారు. ఆవుత్తరువు సభ్యులకు పంపబడేవేళలో బ్రేక్ పడింది; కథ అడ్డం తిరిగి మళ్లీ హైదరాబాదు చేరుకొనివుంది. గతవారం పాలకుడుడైరెక్టర్ల పేరు చదివారు. అందులో మార్పుకోసం గట్టిప్రయత్నం జరుగుతున్నది. ఫైలు ముఖ్యమంత్రి టేబిల్‌మీద వున్నదని వార్త.

రిజిస్ట్రారు నామినేట్ చేసినవారిలో పేచీఅంతా బహుశ రైతుప్రతినిధి విషయంలోనే వుంటుంది. తక్కినవాళ్లు-దరూ సమితి అధ్యక్షులు, జిల్లా అధికార్లు, పార్లమెంటు సభ్యుడుకాబట్టి, వారివిషయంలో వివాదపడడానికిఆస్కారంలేదు. మిగిలింది రైతుప్రతినిధే. వెలుగుచూడని ఆ లిస్టులో శ్రీ బెజవాడ దశరథరామరెడ్డి పేరు వుంది. బహుశా వారిస్థానంలో మరొకరి నియామకానికి ప్రయత్నం జరుగుతుండవచ్చు. అన్నతమ్ముళ్లు ఇద్దరికీ యివ్వడం న్యాయం కాదనేది వారివాదంకావచ్చు. పాత కలెక్టరు శ్రీ ప్రసాదరావు సిఫారసుమీద ఈలిస్టు తయారైనదంటున్నారు. ఎవరు సిఫారసైతేనేమి, అడ్డంతిరిగింది.

అడ్డంతిరిగితేతిరిగింది; అది జిల్లాలోని ఇరువర్గాల పట్టుదలలక్రిందకు పరిణమించిందంటున్నారు. ముఖ్యమంత్రి శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిని డైరెక్టరుగానేకాదు డైరెక్టర్లబోర్డు అధ్యక్షుడుగాకూడా నియమించదలస్తున్నారని; నియమిస్తా అర్హతకూడా వేరొకరని, దాన్ని ఆనంవాళ్లు గట్టిగా ప్రతిఘటిస్తున్నారని ఒక వదంతి. నిజంగాకూడా వుండవచ్చు. ఎందువల్లనంటే, వెంగళరావుగారికి వ్యక్తిగత అభిమానం, మొగమోటం మొదటినుండి గునుపాటివల్ల వుంటున్నది. తాను ముఖ్యమంత్రి అయ్యేదాకముందే వారికి తిరుపతి సేవావకాశం కల్గించారుకదా! తర్వాతకూడా గునుపాటికి ఆయనవద్ద చోటువుంటున్నది. తాను వెనుకవుండి, మేగొరె గునుపాటిని ముందు నిలబెట్టేది అందువల్లనే! గునుపాటి తర్వాత వెంకటగిరిరాజామీద అభిమానం. రాజాగారలు దాన్ని దుర్వినియోగం చేయరు; జిల్లావిషయాలకు దాన్ని వుపయోగించరు; ఆ పలుకుబడిని వెంకటగిరికి పరిమితం చేసుకొని; డాక్టర్లు బదలీల రద్దో, సెక్షన్ఆఫీసర్ల మార్పో..అటువంటిపెద్ద విషయాలకు పొదుపుగా వాడుకుంటారు! జిల్లా రాజకీయాలకు సంబంధించి, తోడి పెద్ద కొడుకులుగా ఎవరితోనైనా కలిసి రాయబారాలు పోవచ్చు అంతే!

—కొరవ 6 వ పేజీలో

నేపాల్, కాశ్మీర్, సిమ్లా, జయపూర్, ద్వారకలతోటి

సంపూర్ణ ఉత్తర భారత యాత్ర

70 రోజులు – మంచి రుచిగల భోజనం – పడక వసతులతోటి

25-4-75 మరియు 5-5-75 తేదులందు మా యాత్రా స్పెషల్ రైళ్లుశుభముహూర్తాన నెల్లూరునుండిబయలుదేరును

భోజనంతోటి టిక్కెట్లు 1-కి 1st క్లాస్ రూ. 2,300 లు

,, ,, 2nd క్లాస్ స్లీపర్ రూ. 1,400 లు.

,, ,, 2nd C. T. T. రూ. 1,200 లు.

కావలసినవారు వెంటనే 1-వ క్లాసుకు రూ. 300 లు. 2- క్లాసుకు రూ. 200 లు. అడ్వాన్సు పంపి తమ తమ సీట్లు రిజర్వు చేసికొనుడు.

— వివరములకు —

శ్రీ రామకృష్ణా యాత్రా స్పెషల్

7/21, గోపురంవీధి, రంగనాయకులపేట,

నెల్లూరు-1.

ఫోను: 922.

1975-'76 లో బయలుదేరనున్న సిలోన్, రామేశ్వరం యాత్రల వివరములకు మాతో సంప్రదించండి.

రైతులందరికీ

దొరకనిది పాటిమట్టి

అందరికీ అందుబాటులో

వుండేది

ఎముకల పొడి

నూరుబండ్ల పాటిమట్టి తోలడం ఎంత ఫలితం యిస్తుందో

మూడుబస్తాలు ఎముకలపిండి అంతే ఫలితాన్ని యిస్తుంది!

అయితే—

పాటిమట్టి రైతులందరికీ దొరకదు; దొరికినా అందరూ భరించగలిగిందికాదు-

ఎముకల పిండి అందరికీ అందుబాటు

ఎముకల పిండితో మీ భూమికి బలాన్నివ్వండి

అప్పుడు మీ భూమి మీకు బలాన్నిస్తుంది!

ఎముకలపిండి ధరకూడా తగ్గించాం!

ఆంధ్ర బోన్‌మిల్ కంపెనీ

నెల్లూరు-2 (ఫోను: 67)

# కళ్లముందే
# కలలు ఫలించిన రోజు

మన రాష్ట్రంలో 70 శాతానికి పైగా ప్రజలు గ్రామాలలో నివసిస్తున్నారు. వారి ఆశలు ఆశయాలూ, వారి సుఖాలు సంతోషాలూ అన్నీ వారు దున్నుకొనే పొలంమీదే ఆధారపడి వున్నాయి. ఆ పొలాన్ని వారు దున్నుకొనే పద్ధతీ, దానిఫలసాయంమీద వారికిగల హక్కు భుక్తాల తీరుతెన్నులూ ఆ ప్రజల సాంఘిక జీవితంపైనా, ఆర్థికస్థితిగతులపైనా ఎంతగానో ప్రభావం చూపిస్తాయి. అందుకే అత్యధిక శాతం ప్రజలకు సాంఘిక, ఆర్థిక న్యాయాన్ని కల్పించే ఉద్దేశంతో భూ సంస్కరణల చట్టాన్ని శాసనసభ రూపొందించింది.

మన రాష్ట్రంలో యీయేడు జనవరి 1 తేదినుండి భూసంస్కరణలు అమలుజరుగుతున్నాయి. 1973 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల (భూకమతాల గరిష్ఠ పరిమితి) చట్టం — అంటే 1973 సంవత్సరపు 1 వ చట్టం — ఆనాటినుండి అమలులోకి వచ్చింది.

ఈ చట్టంలోని 8 (1) వ సెక్షను ప్రకారం, 1971 జనవరి 24 వ తేదీసగానీ, తరువాతగానీ బదలీచేయబడిన లేక ఒక ట్రస్టు ఏర్పాటుచేయబడిన భూమితోసహా 1975 జనవరి 1 తేదీనాటికి 10 ఎకరాల మాగాణి లేక 25 ఎకరాల మెట్టభూమికి మించినభూమివిస్తీర్ణం కలిగివున్న ప్రతివ్యక్తి, లేక కుటుంబ యూనిట్, ప్రకటించబడిన తేదీలగాయతు 30 రోజులలోగా, లేక ప్రభుత్వ ప్రకటనద్వారా పొడిగింపబడిన గడువులోగా తమ భూమి వివరాలను ట్రిబూనల్‌ముందు ప్రకటించుకోవాలి. 1974 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ భూ సంస్కరణల (భూకమతాల గరిష్ఠపరిమితి) నిబంధనలలో నిర్ణయించిన 1 వ ఫారం రూపంలో యీ ప్రకటన జరగాలి. ఈ విధంగా ప్రకటించేగడువును ప్రభుత్వంవారు 1975 ఏప్రిల్ 11 వ తేదీవరకు పొడిగించారు.

24 (1) సెక్షను ప్రకారం ఏవ్యక్తి అయిన ఉద్దేశపూర్వకంగా, తగిన కారణాలులేకుండా యీ విధంగా తమ భూ కమతాల వివరాలను ప్రకటనచేయని పక్షంలో రెండేండ్లవరకు జైలు శిక్ష లేక రెండు వేల రూపాయల జుల్మానాకుగానీ లేక యీ రెండు శిక్షలకుగానీ పాత్రుడవుతాడు.

భూకమతాల వివరాలు ప్రకటించవలసినవారు ఎక్కువభాగం పల్లెసీమలో వుండేవారుగనుక వారికి బాగా తెలియగలందులకై యీ ప్రకటన చేయబడింది.

వెంటనే గడువులోగా అందరూ యీ వివరాలు ప్రకటించవలసిందిగా విజ్ఞప్తి.

ఆం. ప్ర. ప్ర. సమాచార, పౌర సంబంధశాఖ, హైదరాబాదు.

DIPR 535-C3/75

Edited Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P.